
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 4 ఏప్రిల్ 2026 పేజీలు : 14


2 లో..

పబ్లిక్ క్లబ్, బార్ అసోసియేషన్ నేతలకు ఘన సన్మానం

# స్త్రీ నిధి రుణాల్లో 'సిబ్బంది' దందా..

సూర్యాపేట జిల్లాలో పక్కదారి పడుతున్న మహిళా సాధికారత!
లోన్ కావాలంటే కమిషన్ ఇవ్వాల్సిందే..
వీవోఏల చేతివాటం!
రికవరీ డబ్బులు బ్యాంకులకు చేరడం లేదు..
సొంతానికి వాడుకుంటున్న వైనం.
అమాయక మహిళల అవసరాలే ఆసరాగా అక్రమ వసూళ్లు.
సమగ్ర ఆడిట్ నిర్వహిస్తే బయటపడనున్న భారీ కుంభకోణం.
పాత సూర్యాపేటలో వీవోఏల 'డాన్' గిరి..



9 లో..

## పుట్టపాక చేనేత వస్త్రాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

**జాతీయ అవార్డు గ్రహీత గజం నర్మదా నరేందర్ లకు సీఎం అభినందనలు**
**జాతీయ టెక్స్టైల్ ఎగ్జిబిషన్‌లో పుట్టపాక స్టాల్‌ను పరిశీలించిన సీఎం మంత్రులు**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి):

పుట్టపాక చేనేత వస్త్రాలకు మార్కెట్లో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాదు హైటెక్ సిటీ నోవాటెల్ లో



జాతీయ టెక్స్టైల్ ఎగ్జిబిషన్ జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం మరియు కాన్ఫిడెన్స్ ఆఫ్ ఇండియన్ టెక్స్టైల్ ఇండస్ట్రీ (సిఐటిఐ) కలిసి నిర్వహిస్తున్న 13వ ఏసియా టెక్స్టైల్ సదస్సు లో సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన జాతీయ చేనేత అవార్డు గ్రహీత గజం నర్మదా నరేందర్ చేనేత సిల్క్ వస్త్రాలతో స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు, జాతీయ అంతర్జాతీయ ప్రతినిధులు కలిసి...మిగతా 2లో

## రూ. 32 కోట్లతో కోదాడ, అనంతగిరి రహదారికి మహర్దశ

త్వరలో ప్రారంభం కానున్న 6.6 కి.మీ. విస్తరణ పనులు
7 మీటర్ల నుండి 12 మీటర్లకు పెరగనున్న రోడ్డు వెడల్పు
మూడు చోట్ల హైలెవల్ బ్రిడ్జిలు,
అనంతగిరి గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి

2 లో..



## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు మున్సిపల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కురుమ సంఘం పట్టణ మండల అధ్యక్షులు బండ పర్వతాలు, ఎగిడి శ్రీశైలం హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో పేరపు రాములు, మంగ నరసింహులు, పిక్క శ్రీనివాస్, జూకంటి సంపత్, ఎగిడి రవి, జూకంటి ఉప్పలయ్య, కుల సిద్ధులు ,జల్లి నరసింహులు, శ్రీనివాస్, సిద్ధులు పాల్గొన్నారు.



# పుట్టపాక చేనేత వస్త్రాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

## జాతీయ అవార్డు గ్రహీత గజం నర్మదా నరేందర్ లకు సీఎం అభినందనలు

## జాతీయ టెక్స్టైల్ ఎగ్జిబిషన్ లో పుట్టపాక స్టాల్ ను పరిశీలించిన సీఎం మంత్రులు



(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. స్టాల్ లోని వస్త్రాలను పరిశీలించారు. పుట్టపాక, పోచంపల్లి చేనేత ఉత్పత్తులపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని అభినందించారు. ప్రభుత్వం చేనేత వస్త్రాలను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. చేనేత పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుంది అన్నారు. నాణ్యమైన వస్త్రాల ఉత్పత్తిని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు అధికారులు పుట్టపాక చేనేత స్టాల్ ను సందర్శించడం పట్ల గజం నర్మదా నరేందర్ సంతోషం వ్యక్తం చేశారు.

# పబ్లిక్ క్లబ్, బార్ అసోసియేషన్ నేతలకు ఘన సన్మానం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో మిత్రమండలి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కత్రం సీతారాంరెడ్డి, పోటు రంగారావు, అలాగే కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, రామిశెట్టి రామకృష్ణలను మిత్రమండలి సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు మాట్లాడుతూ పబ్లిక్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, బార్ అసోసియేషన్ ఎన్నికైన నూతన పాలక వర్గం న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి సత్యబాబు, కౌన్సిలర్ యలగందల నర్సయ్య, పులగండ్ల శ్రీనివాసరావు,తీగల కరుణాకర్,కందిబండ సత్యం,పందిరి సత్యనారాయణ, భాగం వెంకట నారాయణ,మందడి రంగారెడ్డి, పసుపులేటి నాగేశ్వరరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, ఓరుగంటి రవి, మిక్కిలినేని రామారావు,ముత్తినేని సైదయ్య, తాళ్లూరి నరసింహారావు, వీరారెడ్డి లింగారెడ్డి, పాశంనాగిరెడ్డి,సూరగాని యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రూ. 32 కోట్లతో కోదాడ, అనంతగిరి రహదారికి మహర్దశ

## త్వరలో ప్రారంభం కానున్న 6.6 కి.మీ. విస్తరణ పనులు

## 7 మీటర్ల నుండి 12 మీటర్లకు పెరగనున్న రోడ్డు వెడల్పు

## మూడు చోట్ల హైలెవల్ బ్రిడ్జిలు,

## అనంతగిరి గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ ప్రజలు మరియు అనంతగిరి రోడ్డు వెంట ప్రయాణించే వేలాది మంది వాహనదారుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడనుంది. నిత్యం ట్రాఫిక్ రద్దీతో నరకప్రాయంగా మారిన



కోదాడ,అనంతగిరి ప్రధాన రహదారిని విస్తరించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుండి రూ. 30 కోట్ల నిధులను మంజూరు చేయించారు. దీనికి అదనంగా అనంతగిరి గ్రామ పరిధిలోని అంతర్గత రోడ్డు పనుల కోసం మరో రూ. 2 కోట్లు కేటాయించారు. మొత్తంగా రూ. 32 కోట్లతో ఈ రహదారి రూపురేఖలు మారనున్నాయి.?7 మీటర్ల నుండి 12 మీటర్లకు విస్తరణ: కోదాడ నుండి అనంతగిరి మధ్య గల 6.6 కిలోమీటర్ల దూరం ప్రస్తుతం కేవలం 7 మీటర్ల 23 అడుగుల 59 అంగుళాలు వెడల్పుతో ఉంది. ఎదురెదురుగా వాహనాలు వస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. తాజా ప్రతిపాదనల ప్రకారం, రోడ్డును ఇరువైపులా మరో ఐదు మీటర్ల మేర విస్తరించి, మొత్తం 12 మీటర్ల 40 అడుగుల 44 అంగుళాల వెడల్పు గల రహదారిగా మార్చనున్నారు. ఇందులో 7 మీటర్ల బీటీ రోడ్డును ఇరువైపులా మీటరున్నర చొప్పున విస్తరిస్తూ, మిగిలిన భాగాన్ని మట్టితో సమాంతరంగా సరిచేస్తారు.

**కీలకమైన హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం:**

కోదాడ పెద్దచెరువు అలుగుతో పాటు ఖానాపురం వద్ద ఉన్న రెండు అలుగుల వద్ద వర్షాకాలంలో రహదారిపైకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మూడు చోట్ల హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. దీనివల్ల వరద సమయంలోనూ వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగదు.



**అనంతగిరి గ్రామంలో ప్రత్యేక పనులు:**

అనంతగిరి గ్రామ సమీపంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి గ్రామం లోపలికి 700 మీటర్ల మేర రోడ్డును 9 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డుగా నిర్మించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కేటాయించిన రూ. 2 కోట్లను వినియోగించనున్నారు.?నష్టపరిహారం మరియు ఆక్రమణల తొలగింపు: రహదారి విస్తరణలో భాగంగా నాగార్జున లాడ్జి నుండి శ్మశానం వరకు ఉన్న ఆక్రమణలను ముందుగా తొలగించనున్నారు. అయితే, ఈ రహదారి వెంబడి ఉన్న పెద్ద పెద్ద కాంప్లెక్స్ యజమానులు ఆందోళన చెందకుండా, విస్తరణలో భవన నిర్మాణాలు కోల్పోయే వారికి తగిన నష్టపరిహారం చెల్లించి పనులు చేపడతామని ఆర్అండ్ బీ డీఈఈ పవన్ కుమార్ స్పష్టం చేశారు.?నాలుగు నెలల్లో పూర్తి చేసేలా లక్ష్యం, ఇప్పటికే ఈ పనులకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధమైందని, టెండర్లను కూడా ఆహ్వానించినట్లు అధికారులు తెలిపారు. టెండర్లు ఖరారు కాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి, నాలుగు నెలల కాలంలోనే రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే కోదాడ పట్టణ రూపురేఖలు మారడమే కాకుండా, పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ కష్టాలు తీరనున్నాయి.

# బడిబాట కార్యక్రమంలో వెల్లంకి ఉపాధ్యాయులు.

**రామన్నపేట ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి.**

రామన్నపేట మండలం ప్రాథమిక పాఠశాల వెల్లంకి ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని గుడ్ ఫ్రైడే సెలవు అయినప్పటికీ కూడా విద్యార్థులతో కలిసి నిర్వహించడం జరిగింది. ముందుగా బడిబాట కార్యక్రమం యొక్క కరపత్రమును గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ మరియు కరపత్ర దాతలు బత్తుల శ్రీనివాస్ ,ఏ ఏ పీ సి చైర్ పర్సన్ పులగం సులోచన , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించడం జరిగింది. తదుపరి బడిబాట కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరడం జరిగింది. వారి నుండి మంచి స్పందన రావడం జరిగింది. వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విలువైన ఉచిత విద్య లభిస్తుందని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ప్రతి తల్లిదండ్రులు ఆలోచించి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల బలోపేతానికి సహకరించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి , ఉయ్యాల బిక్షమయ్య , దూదిగామ సువర్ణ , మందుగుల వెంకటయ్య , కొసన మాధవి, నకిరేకంటే అశ్విని పాల్గొనడం జరిగింది.



# పెనుయేలు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



మునగాల ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):-

మునగాల మండల కేంద్రంలోని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ డా జె సుదర్శనం ఆదేశాల మేరకు శుక్రవారం తెల్లవారుజాము నుండి ఘనంగా నిర్వహించారు. మునగాలలో ఆర్చి బిషప్ డా జె సుదర్శనం, బరాఖత్ గూడెంలో బిషప్ జె జె. సామ్యూల్ సన్, మాధవరం, రేపాల, సీతానగరం గ్రామాలలో పాస్టర్ ఎం. రాజేష్, తిమ్మారెడ్డిగూడెంలో పాస్టర్ జె. సమూయేలు, తాడ్వాయి ఎం. లూకా ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే గీతాలు, యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను సంఘంలోని సంఘపెద్దలు చదివి వినిపించారు. అనంతరం ఆయా సంఘాలలో ఆ సంఘకాపరుల ద్వారా గుడ్ ఫ్రైడే సందేశం అందించారు. ప్రపంచ శాంతి కోసం క్రైస్తవులంతా కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సంఘపెద్దలు కె. రాజు, కరుణ, మాధవి, సువార్తమ్మ, అబ్రహాం, విజయమ్మ, మరియమ్మ, యిర్మియా, విక్టోరియమ్మ, జెకర్య, తబిత, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

హాలియా,ఏప్రిల్3(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కౌన్సిలర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం హాలియా మున్సిపల్ కార్యాలయం అలాగే పట్టణంలోని పలు వార్డులలోయూత్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని శాలువా కప్పి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,ప్రసాద్ నాయక్ మహమ్మద్ మజహార్ మొహీనుద్దీన్,చిట్టిప్రోలు కరుణ సాగర్,అలుగుల రమణారెడ్డి, కుకడాల ఆంజనేయులు,గడ్డం రమణయ్య,నామిని సుధాకర్,గద్దె నాగరాజు,రావుల వెంకటేశ్వర్లు, సైదులు,గౌస్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కోదాడ సర్కార్ దవాఖానాపై 'నిర్లక్ష్యపు' నీడ

## రోగుల ప్రాణాలతో చెలగాటం!

## సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్య

## 100 పడకల పేరుతో ఆర్భాటం, ఆచరణలో శూన్యం!

## పడకల సంఖ్యపై వీడని గందరగోళం..

## సిబ్బంది కొరతతో కుదేలు.

## రేడియాలజిస్ట్ లేక నిరుపయోగంగా కోట్ల విలువైన స్కానింగ్ యంత్రాలు.

## నిబంధనల ఉల్లంఘన, స్థలదాత ఇచ్చిన భూమి మాయం!

కోదాడ టౌన్,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):

కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆసుపత్రిలో నెలకొన్న దుస్థితిపై మాట్లాడారు. ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రోగులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం






చేశారు.?ఆసుపత్రి స్థాయిని పెంచామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు, దానికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించడం లేదని బసవయ్య విమర్శించారు. "11-06-2021 వరకు 15 మంది శానిటేషన్ సిబ్బంది ఉండగా, తప్పుడు లెక్కలతో ఆ సంఖ్యను 7కు తగ్గించారు. ప్రస్తుతం 11 మంది పనిచేస్తుండగా, ప్రభుత్వం కేవలం 7 మందికి మాత్రమే జీతాలు ఇస్తోంది. మిగిలిన వారితో కలిసి ఆ అరకొర జీతాలనే పంచుకుంటూ కార్మికులు అర్ధాకలితో విధులను నిర్వహిస్తున్నారు," అని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు సన్మానాలు చేసిన అధికారులు, వారి పొట్ట కొట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు.

### నిరుపయోగంగా కోట్ల విలువైన యంత్రాలు



ఆసుపత్రిలో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ నేటికీ ప్రజలకు అందుబాటులోకి రాలేదు. అలాగే, ఏళ్ల తరబడి అల్ట్రా సౌండ్ మిషన్ ఉన్నా రేడియాలజిస్ట్ లేక అది మూలన పడింది. తాజాగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ పరిస్థితి కూడా అలాగే ఉంది. "ఎం.డి. రేడియాలజిస్ట్ లేకపోవడం వల్ల నిరుపేద రోగులు వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సి వస్తోంది. ఇది కావాలని ప్రైవేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చడానికేనా?" అని బసవయ్య నిలదీశారు. 30 పడకల ఆసుపత్రికి 16 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, కేవలం 6 గురు మాత్రమే ఉండటం శోచనీయమన్నారు.?ప్రస్తుత ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ పి. దశరథ పై బసవయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. "సూపర్డెంట్ హోదాకు కావాల్సిన అర్హతలు లేకపోయినా ఆయనను కొనసాగిస్తున్నారు. ఆయన అక్టోబర్ 23 నుండి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆసుపత్రిలో ఐపి, ఓపి సంఖ్య దారుణంగా పడిపోయింది. నైట్ డ్యూటీలు చేయకపోవడం, ఓపి చూడకపోవడం వంటి అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని" ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నిబంధనలకు పాతర.. భూమి ఆక్రమణ!



స్థలదాత ఆసుపత్రి కోసం ఇచ్చిన 2 ఎకరాల భూమిలో 15 గుంటలు తక్కువగా ఉన్నట్లు నివేదికలు వచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని బసవయ్య ఆరోపించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణంలో ఫైర్ సేఫ్టీ, సెట్ బ్యాక్, పార్కింగ్ వంటి కనీస నిబంధనలను కాంట్రాక్టర్ తుంగలో తొక్కారని, ఆసుపత్రి దారులను మట్టితో మూసివేసి రోగులను ఇబ్బంది పెడుతున్నారని దుయ్యబట్టారు.ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిని ప్రక్షాళన చేయాలని బసవయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# తెలంగాణ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య

### ఘనంగా దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ

**సంస్థాన్ నారాయణపురం,**



ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శుక్రవారం దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గణం నరసింహ కురుమ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య తెలంగాణ కోసం చేసిన పోరాటం బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సమాజంలో ఆయన పోరాట స్ఫూర్తి జీవితం నేటి యువతరానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలోనూ దొడ్డి కొమరయ్య పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య యాదవ్, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, నాయకులు గణం శివశంకర్, కలకొండ సంజీవ, పల్లె గోపాల్ రెడ్డి, సికీలమెట్ల ప్రభాకర్, బైకని నరేందర్, రహీం షరీఫ్, మందుగుల బాలకృష్ణ, పాశం రాము, గుణిగంటి రాజు, ఈద మల్లయ్య, రాసాల యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి, ఏప్రిల్ ,03(ప్రజా జ్యోతి):మండలంలోని పసునూరు



గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రాపోతు సందీప్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం విషయం తెలుసుకున్న పిఠాపురం జనసేన పార్టీ వారి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రామ్ తాళ్లూరి తో కలిసి బాధిత కుటుంబానికి రాష్ట్ర యువజన నాయకులు, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గోకుల రవీందర్ రెడ్డి రూ. 5లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేపిస్తా

### మీడియా చైర్మెన్ కల్మకొలను శ్రీనివాస్ రెడ్డి

**నార్కట్ పల్లి, ఏప్రిల్3( ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని పల్లెపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గౌరవ సర్పంచ్ సంగిశెట్టి రానమ్మ గారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సభ స్పెషల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, గ్రామ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ మీడియా చైర్మన్ కల్మకోలను శ్రీనివాస రెడ్డి, గ్రామ కార్యదర్శి వినోద, సాయి, ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి, పాల్గొన్నారు,ఈ సందర్భంగా మీడియా చైర్మెన్ శ్రీనివాస రెడ్డి




మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయుటకు కృషి చేస్తానన్నారు, గ్రామ అభివృద్ధిలో భాగంగా ముత్యాలమ్మ గుడి వద్దకు సిసి రోడ్డు మంజూరు చూపిస్తానని ఆయన అన్నారు, గ్రామంలోని పలు సమస్యల పైన సూచనలు చేసినారు. పలు ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ల, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బరాఖత్ గూడెం లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన

### ఇరవై మూడేళ్ల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు

### గత స్మృతులతో ఉత్సహంగా గడిపిన విద్యార్థులు

**మునగాల ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):-**

మునగాల మండలం బరాఖత్ గూడెం హైస్కూల్ లో శు క్రవారం 2003-04 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత 23 ఏళ్ల క్రితం పాఠశాల లో తాము చదువుకున్న కాలం నాటి విషయాలను గుర్తు చేసుకొని ఆనందోత్సవాల తో గడిపారు. నాడు తమ కు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోళ్ళ మూడి అప్పారావు, విజయ లక్ష్మి, చుండూరు ప్రసాద రావు, గంగయ్య, హమీద్,కెవి, వీరారెడ్డి,రాధ రాణి, పద్మా వతి, కవిత, నాగి రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ బ్యాచ్ లో ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు అండగా నిలవాలని నిర్ణయం



తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మొలుగురు సైదులు, ధారా పుల్లా రావు, గోదాటి రాజేష్, ఉపేందర్, లింగ రాజు, మోడే శ్రీనివాస్ రావు, బాల సైదా,సునీత, అప్సర్, ఈశ్వరమ్మ, సలీమా, సైదులు, బొడ్డు కృష్ణా, మధు, నాగమణి, నాగేంద్ర ఉన్నారు.

# కిరణ్ మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):**

మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకురాలు కొదమ గుండ్ల రాణి కుమారుడు కిరణ్ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, శుక్రవారం వారి నివాసంలో కిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన కిరాణం జనరల్ స్టోర్ ప్రారంభం

### ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్

**ఆలేరు ఏప్రిల్ 3 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కొల్లూరి ఆంజనేయులు నాగలక్ష్మి నూతన కిరాణం, జనరల్ స్టోర్ ను గ్రామ సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లత నాగరాజు, గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# గ్రామ ప్రజల ఆరోగ్యమే నా ప్రాధాన్యత :సర్పంచ్ సేవ నాయక్





**మల్లేపల్లి, ఏప్రిల్ 03,(ప్రజాజ్యోతి):**

గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో గుర్రపుతండా గ్రామ కార్యాలయ ప్రాంగణంలో ఉచిత మెడికల్ శిబిరం నిర్వహించారు.కొండమల్లేపల్లి జైరామ్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వి. భరత్ సింగ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 100 మంది గ్రామస్థులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సేవ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డాక్టర్ భరత్ సింగ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రెండు గంటల్లోనే దొంగల అరెస్ట్!

**- చైన్ స్నాచింగ్‌పై చౌటుప్పల్ పోలీసుల మెరుపు దాడి**

చౌటుప్పల్, ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి ) దండు మల్కాపురం గ్రామ సమీపంలో జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలో పోలీసులు మెరుపువేగంతో స్పందించి నిందితులను కేవలం రెండు గంటల్లోనే అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం సిద్దగొని నర్సమ్మ తన అక్క అలివేలుతో కలిసి ధర్మకోల్ కంపెనీకి వెళు తుండగా, దర్గా సమీపంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆమె మెడలోని రోల్డ్ గోల్డ్ చైన్‌ను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీసులు బి ఎన్ ఎస్ 309(4) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. యాదాద్రి-భువనగిరి ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాలు, డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి సూచనలతో ఇన్స్పెక్టర్ జి. మన్మథకుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో నిందితులను మల్కపురం సమీపంలోని ఆందోల్ మైసమ్మ గుడి వద్ద గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మహ్మద్ సయీద్ (25), బోడా చరణ్ (18) వద్ద నుంచి రోల్డ్ గోల్డ్ చైన్,నోకియా కీప్యాడ్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి జుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.



# పేదోడి సొంతింటి కల నెరవేర్చి...సన్నబియ్యం తో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 03,( ప్రజాజ్యోతి ):**

పేదోడి సొంతింటి కల నెరవేర్చి... సన్నబియ్యం తో వారి ఇంట సహపంక్తి భోజనం చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ).మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామం లో నిర్మాణం పూర్తి చేసుకున్న నడింపల్లి జానకమ్మ లక్ష్మయ్య, నర్సింహుల గూడెంలో గంగపూరి రేణుక యాదయ్య ల ఇందిరమ్మ ఇళ్ళను డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత తో కలిసి ప్రారంభిం చారు. అనంతరం ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక సమానత్వం కోసం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్నామని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తమ సొంత ఇంటి కల నెరవేరడమే కాక, సన్నబియ్యం అందించి మూడు పూటలా తమ కడుపు నింపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడం జరిగిందని, సుమారు 75 ఇందిరమ్మ ఇల్లు త్వరలోనే నిర్మాణం పూర్తి చేసుకోనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికి మూడువేల ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేసామన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదల సొంతింటి కలలు నెరవేరుస్తూ కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా





ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని నిరూపిస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, సంక్షేమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## అన్నా మీ సహకారం మరువ లేనిది -సర్పంచ్

**చిటికెల సుజాత జానయ్య :-**

పదవిలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు తమ గ్రామం పై ప్రత్యేక దృష్టిని సారించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), సీనియర్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ అన్నల సహకారం మరువలేనిదని సర్పంచ్ చిటికెల సుజాత జానయ్య అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, సిసి రోడ్లు, మురికి కాలువలు వంటి కనీస సౌకర్యాలకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న తీరు అభినందనీయ మన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షునికి ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహిళలు నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, ఉప సర్పంచ్ మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంతగాని బిక్షం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్, యాద్గారిపల్లి, తడకమళ్ళ ల సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మేక సైదులు, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, చౌగాని సత్యం, గుండు సందీప్ గౌడ్, చౌగాని వెంకన్న, గుండా శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదోడి సొంతింటి కల నెరవేర్చి...సన్నబియ్యం తో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 03,( ప్రజాజ్యోతి ):**

పేదోడి సొంతింటి కల నెరవేర్చి... సన్నబియ్యం తో వారి ఇంట సహపంక్తి భోజనం చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల





లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ).మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామం లో నిర్మాణం పూర్తి చేసుకున్న నడింపల్లి జానకమ్మ లక్ష్మయ్య, నర్సింహుల గూడెంలో గంగపూరి రేణుక యాదయ్య ల ఇందిరమ్మ ఇళ్ళను డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత తో కలిసి ప్రారంభిం చారు. అనంతరం ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక సమానత్వం కోసం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూస్తున్నామని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తమ సొంత ఇంటి కల నెరవేరడమే కాక, సన్నబియ్యం అందించి మూడు పూటలా తమ కడుపు నింపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడం జరిగిందని, సుమారు 75 ఇందిరమ్మ ఇల్లు త్వరలోనే నిర్మాణం పూర్తి చేసుకోనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటికి మూడువేల ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేసామన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదల సొంతింటి కలలు నెరవేరుస్తూ కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామీని అయినందుకు గర్వంగా ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని నిరూపిస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని, సంక్షేమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.



### అన్నా మీ సహకారం మరువ లేనిది -సర్పంచ్ చిటికెల సుజాత జానయ్య :-

పదవిలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు తమ గ్రామం పై ప్రత్యేక దృష్టిని సారించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), సీనియర్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ అన్నల సహకారం మరువలేనిదని సర్పంచ్ చిటికెల సుజాత జానయ్య అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, సిసి రోడ్లు, మురికి కాలువలు వంటి కనీస సౌకర్యాలకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న తీరు అభినందనీయ మన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షునికి ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహిళలు నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, ఉప సర్పంచ్ మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంతగాని బిక్షం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్, యాద్గారిపల్లి, తడకమళ్ళ ల సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మేక సైదులు, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, చౌగాని సత్యం, గుండు సందీప్ గౌడ్, చౌగాని వెంకన్న, గుండా శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యత కలిగిన హెచ్ఎం ను విమర్శించడం సిగ్గుచేటు...అని మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు

**అనంతగిరి ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):**

విద్యా సంస్థలు పార్టీలకి అతీతంగా పనిచేస్తాయనే కనీస అవగాహన లేకుండా అమీనాబాద్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ హెచ్ఎంపై విమర్శలు చేయటం సిగ్గుచేటని మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయకుండా అడ్డుకునేందుకు గ్రామ సభల్లో గందరగోళం



సృష్టించారని అన్నారు.ఐదు సంవత్సరాలు తన సర్పంచి పదవి కాలంలో పాఠశాలలను అన్ని విధాలుగా ప్రోత్సహించి విద్యార్థుల ద్వారా ఉత్తమ ఫలితాలను పొందామని విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వం గ్రామం అభివృద్ధికి అనేక ఆటంకాలు కల్పించిన ప్రజల సహాయ సహకారాలతో ఆదర్శవంతంగా పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు. గత గ్రామ పాలనపై ప్రశ్నించే ముందు వారి గత ప్రభుత్వం యొక్క పనితీరుని ప్రశ్నించుకోవాలని సూచించారు.గ్రామ సభలు ప్రగతి ప్రణాళికల కోసం కాకుండా,రాజకీయ విమర్శలకు వేదికలుగా మారుతున్నాయని,ఇది అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని అన్నారు.

## అనుమతి లేని రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మిర్యాలగూడ, ఏప్రిల్ 03,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం తడకమళ్ళ శివారులో శుక్రవారం ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. తడకమళ్ళ గ్రామానికి చెందిన సిలివేరు ఆదినారాయణ, చిన్నగాని వెంకటేశ్వర్లు కు చెందిన ట్రాక్టర్లలో మూసీ నది నుండి ఇసుకను అక్రమంగా కోడే బండ తండా వైపు



రవాణా చేస్తుండగా తడకమల్ల శివారులో స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేటితో తప్పిన తిప్పలు... గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ

నాంపల్లి,ఏప్రిల్,03(ప్రజాజ్యోతి):మండలంలోని కేతపల్లి గ్రామ ప్రజల కష్టాలు నేటితో తీరాయి. రేషన్ కోసం నాంపల్లి లేదా మెల్లవాయి గ్రామాలకు ప్రతి నెల వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రజలు ఇబ్బందులు పడేవారు. గ్రామ సర్పంచ్ పెరికేటి రమేష్ చొరవతో ఇకపై సొంత గ్రామంలోనే ఏప్రిల్ నెల నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేపట్టారు. స్థానిక ఎన్నికల హామీ మేరకు రేషన్ బియ్యం పంపిణీ ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ ఏర్పాటుపై గ్రామస్తులు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజబోయిన వెంకటయ్య, పల్లెటి వెంకటయ్య, ఆంజనేయులు, కోరే పరమేష్ ,పగిల్ల క్రిష్ణయ్యా, కాంతయ్య, మరియు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# లూథరన్ చర్చిలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**పాప విముక్తి కోసమే క్రీస్తు సిలువ త్యాగం**

**సంఘ కాపరి పి.రమేష్ బాబు**

**నాగార్జునసాగర్,ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి**

మానవాళిని కాపాడేందుకు లోక రక్షకుడైన యేసుక్రీస్తు తనను తాను బలిగా సమర్పించుకున్నారని నాగార్జునసాగర్ పరిశుద్ధ లూథరన్ సంఘ కాపరి పి.రమేష్ బాబు పేర్కొన్నారు,హిల్ కాలనీలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ,సిలువపై ప్రాణ త్యాగం చేస్తూ కూడా తనను హింసించిన వారిని క్షమించమని వేడుకున్న క్రీస్తు ప్రేమ అద్భుతమని కొనియాడారు.క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలు మానవ జీవన




గమనానికి మార్గదర్శకాలని,పగ, ద్వేషాలను వీడి ప్రతి ఒక్కరూ క్షమాగుణాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు,క్రీస్తు త్యాగాన్ని స్మరించుకోవడం అంటే ఆయన చూపిన ప్రేమ మార్గంలో నడవడమేనని పేర్కొన్నారు.డాక్టర్ కె.చార్లెస్ వెస్లీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు ఉదయం నుంచే చర్చికి తరలివచ్చి ఉపవాస ప్రార్థనల్లో పాల్గొన్నారు.శోభా ప్రభాకర్ ప్రారంభ ప్రార్థన చేయగా,సంఘ సభ్యులు ఆలపించిన కరుణా భక్తి కీర్తనలు ఆధ్యాత్మిక పరిణతిని నింపాయి.యేసు ప్రభువు భరించిన శ్రమలను,సిలువ ధ్యాన ప్రసంగాల ద్వారా భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమ విజయవంతం కోసం అడ్మిన్ డి.కోటేశ్వరరావు,ట్రెజరర్ జీవన్ బాబు, సంఘ పెద్దలు జాకోబ్ రావు తదితరులు ప్రత్యేక కృషి చేశారు.హిల్ కాలనీ ప్రాంత క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# ఏసు క్రీస్తు త్యాగం,క్షమకు ప్రతీక గుడ్ ఫ్రైడే

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి**

ప్రపంచ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన రోజు గుడ్ ఫ్రైడేను నందికొండ మున్సిపాలిటీ క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు.మానవాళి పాప విమోచన కోసం యేసుక్రీస్తు శిలువపై ప్రాణత్యాగం చేసిన రోజు గుడ్ ఫ్రైడేగా భావిస్తారు.ఈ రోజు ఆయన చూపిన ప్రేమ,క్షమ,త్యాగం వంటి మహత్తర విలువలను స్మరించుకుం టారు.స్థానిక హిల్కాలనీ సెయింట్ జోసఫ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, రెవరెండ్ ఫాదర్ మధు ఆధ్వర్యంలో యేసుక్రీస్తు శ్రమలను గుర్తుచేసే సిలువ మార్గం స్టేషన్స్ ఆఫ్ ది క్రాస్ కార్యక్రమాన్ని భక్తులు ఆచరించారు.యేసుక్రీస్తు శిలువ వేయబడే వరకు ఎదుర్కొన్న బాధలు, అవమానాలు,త్యాగాన్ని ఒక్కో దశగా వివరిస్తూ భక్తులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఫాదర్ మధు మాట్లాడుతూ, యేసుక్రీస్తు తనను హింసించిన వారినే క్షమించిన ఘనతను ప్రపంచానికి చూపించారని పేర్కొన్నారు.ప్రేమ,దయ, క్షమ అనే సందేశాలే మానవ జీవితానికి మార్గదర్శకాలని,వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు.



# పేదల పెన్నిధి చంద్రన్న.... హాలియాలో ఘనంగా జన్మదిన వేడుకలు

**హాలియా,ఏప్రిల్3(ప్రజా జ్యోతి)**

ఆపదలో ఆదుకునే పేదల పెన్నిధి హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అని ఐ ఎన్ టి యూసి నాయకులు అన్నారు. శుక్రవారం హాలియా పట్టణంలో ఐఎన్ టియూసి అధ్యక్షుడు అన్వరుద్దీన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సత్కరించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.పేదలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకుంటూ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి, నకిరేకంటి సైదులు,షేక్ షకీల్,షేక్ ఆసిఫ్ ఖాన్,అమీర్ అలీ, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం.. రామకృష్ణారెడ్డి( సిఐ)

మునగాల ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి

వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామపంచాయతీ ముందుకొచ్చింది. గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ కేంద్రంలో చలివేంద్రాన్ని ఘనంగా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. మండుతున్న ఎండల్లో ప్రయాణికులు, కూలీలు, రైతులు, విద్యార్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం గ్రామంలో ప్రశంసలు పొందుతోంది.

ఈ చలివేంద్రాన్ని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ ప్రవీణ్ కుమార్,ఎంపీఓ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు---వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు ఎక్కువగా నీరు తాగాలని, అవసరమైతే తలపై గుడ్డ లేదా టోపీ ధరించాలని తెలిపారు. చలివేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం చాలా అవసరమని, రేపాల గ్రామపంచాయతీ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, కార్యదర్శి బ్రహ్మారెడ్డి,పాలకవర్గం తీసుకున్న ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ.గ్రామ ప్రజల సంక్షేమం తన ముఖ్య ధ్యేయమని, వేసవి కాలంలో ఎండల వల్ల ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే



గ్రామంలోని ఇతర ప్రదేశాల్లో కూడా ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలు కూడా ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థులు మాట్లాడుతూ.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని, ముఖ్యంగా పేదలు, కూలీలు, ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సర్పంచ్ తీసుకున్న ఈ మంచి నిర్ణయాన్ని అభినందిస్తూ, గ్రామాభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొనుగోటి రంగా, వరికెల చంద్రయ్య వార్డు సభ్యులు, అధికారులు, యువకులు, మహిళలు పాల్గొని చలివేంద్రం ద్వారా అందిస్తున్న చల్లని నీటిని ఆస్వాదించారు. గ్రామంలో సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# కవనెంట్ గ్రేస్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే పండుగ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో గల గ్రేస్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ ఇరుగు సంసోను మాట్లాడుతూ సమస్త మానవాళి రక్షణ కొరకు ఏసుక్రీస్తు దేవుడుగా మానవ రూపంలో ఈ భూమి మీద 33½ సంవత్సరాలు జీవించి ఆఖరి 40 దినాలు శ్రమ పరచబడి సిలువలో ఏడు మాటలు పలికి మరణించాడని బోధించారు.ఈ లోకంలో ఏ నైవద్యానికి ఏ రక్తానికి లేని విమోచన మానవుల పాపము కడిగే శక్తి యేసు రక్తములో మాత్రమే ప్రతి వ్యక్తిని శుద్ధికరిస్తుంది అని యేసుని సొంత రక్షకుడుగా అంగీకరించి ప్రతి ఒక్కరు వారు చేసిన పాపాములను గ్రహించి నేను పాపిని అని ఒప్పుకొని ఆ పాపము వదిలిపెడితే దానినే మారుమనస్సు అంటారు యేసు ప్రేమ కలిగి ఇతరుల కష్టసుఖాలను చూసి సహాయం చేయడం ఆయనలా జీవించడం రక్షణ అంటారు ఇకనుండి నేను ఏ పాపానికి వెళ్ళను చట్టానికి లోబడి జీవిస్తాను అని తనంతట తాను చెప్పుకొని ప్రమాణం చేస్తే దాన్నే బాప్తిసం అంటారు దీని వలననే పరలోకం వస్తుంది అని పాస్టర్ ఇరుగు సంసోను బోధించారు మూడు గంటల వరకు క్రైస్తవులందరూ ఉపవాసం ఉండి భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు అని తెలిపారు తదనంతరం అన్నదాన గిఫ్ట్ లతో వారు క్రీస్తు ప్రేమను తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగ చారి,నాగభూషణం,బెనహర్ విజయ్ కుమార్, పెడమర్తి కమ్మలు నిఖిల్,సునీత,అరుణ, రాయలమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

## ప్రేమ కరుణతో సర్వం సుసాధ్యం

## రెవరెండ్ ఫాదర్ కస్పారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):ప్రేమ కరుణ సహనంతో సర్వం సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన ఏకైక వ్యక్తి యేసు ప్రభువు అని సూర్యాపేట ఆర్సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ కస్పారెడ్డి పేర్కొన్నారు.పరిశుద్ధ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా శుక్రవారం సూర్యాపేట లోని నిర్మల చర్చి ఆధ్వర్యంలో సిలువ దారి ఏసుక్రీస్తు చివరి రోజులను నాటక రూపంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని నిర్మల చర్చ వద్ద ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం అంబేద్కర్ బొమ్మ, శంకర్ విలాస్, గాంధీ బొమ్మ, ఆకారపు సుదర్శన్ బొమ్మ నుండి నిర్మల ఆసుపత్రిలోని కల్వరికొండ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు మరణానికి సంబంధించిన 14 గుర్తులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కస్పారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ మానవాళిని పాపముల నుండి విముక్తులు చేసేందుకు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాపాల నుండి విముక్తులు కావాలని సూచించారు. ఏసుప్రభువు కల్మషం లేకుండా జీవించి శారీరకంగా మరణించినా తిరిగి పునరుత్థానుడయ్యారని తెలిపారు. ప్రజలు యేసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమానురాగాలను కలిగి, క్షమాగుణం ఆప్యాయత అనురాగాలను కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలను త్యజించి ప్రభు చూపించిన సన్మార్గం మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం సాయంత్రం ఆర్.సి.యం చర్చిలో సిలువ ముద్దు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఫాదర్ లు, నిర్మల సిస్టర్స్, ఏ వి యం సిస్టర్స్, కాన్సిల్ మెంబెర్స్ ముక్కలా మర్రెడ్డి, వల్లమల్ల బాలాస్వామి, పిండిగ అజయ్, నాగటి ఏసుదాసు, బంధ శ్యాంసన్, పట్టేటి బాలశౌరి, పాండురంగీ బాలరాజు, గోపికిరణ్, కతోలిక విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.







# ఒక్కడి కోసం మనమందరం-భువనగిరి గురుకుల పూర్వ విద్యార్థులు



**మఠంపల్లి ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల చౌటపల్లి గ్రామం ప్రాంతానికి చెందిన కీ.శే. సంకుల ముత్తయ్యా పదవ తరగతి -2002 బ్యాచ్ భువనగిరి గురుకుల పూర్వ విద్యార్థి చేయి చేయి కలుపుదాం అనే నినాదంతో అతని కుటుంబ సభ్యులకు ఒక కుమారుడు వయస్సు 6 సంవత్సరాలు ముత్తయ్య కి తల్లీ వున్నారు.వీరిది నిరుపేద కుటుంబము గత 3 సంవత్సరాలుగా కిడ్నీ ఫెయిల్ అయి సూర్యాపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటూ ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు.గత కొన్ని నెలల క్రితం రెండవ కిడ్నీ కూడా ఫెయిల్ అవ్వడం వల్ల సీరియస్ అయ్యి 23.03.2026 న సూర్యాపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్వర్గస్తులైనారు.ముత్తయ్య కిడ్నీ ఫెయిల్ అయినప్పటి నుంచి తన భార్య స్వర్ణ ఒక్కతే కష్టపడుతూ తనని తన బాబుని,అత్తను చూసుకుంటుంది.గత మూడు సంవత్సరాలుగా కనీసం నాలుగు లక్షల ఖర్చు అయ్యి ఇప్పుడు ముత్తయ్య కూడా లేని పరిస్థితిలో ఆ కుటుంబానికి భువనగిరి గురుకుల పూర్వ విద్యార్థులందరూ పే బ్యాక్ చేసి 60,000/- రూపాయల ను బాబు పేరు మీద ఫిక్సిడ్ డిపాజిట్ చేయించడం జరిగింది.బాబును 5వ తరగతి నుండి గురుకులంలో చదివించే బాధ్యత కూడా పూర్వ విద్యార్థులు తీసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో మంద రవి, కొత్తపల్లి ప్రభాకర్,శ్రావణ్,నందిగామ సుదర్శన్,నాగజాను,నాగరాజు,నాగార్జున,నర్సింహ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# గిరిజన యువకుడు గుగులోతు నగేష్‌కు అరుదైన గౌరవం

## తెలంగాణ జట్టు కోచ్‌గా ఎంపిక

**గరిడేపల్లి,ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంట తండాకు చెందిన గుగులోతు నగేష్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.ఈ నెల 4 నుండి 7వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో నిర్వహించనున్న 13వ సీనియర్ నేషనల్ టార్గెట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు కోచ్‌గా ఆయన ఎంపికయ్యారు.ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర టార్గెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బాబు నాయక్ వెల్లడించారు.గిరిజన ప్రాంతానికి చెందిన ఒక యువకుడు రాష్ట్ర స్థాయి జట్టుకు కోచ్‌గా ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.ఇది గ్రామానికి, మండలానికి గర్వకారణమని స్థానిక నాయకులు అభిప్రాయ పడ్డారు.నగేష్ సాధించిన ఈ విజయంతో గారకుంట తండా పేరు రాష్ట్ర స్థాయిలో ప్రతిధ్వనించిందని యువతకు ఇది స్ఫూర్తిదాయక మని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్,పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డి,గ్రామ సర్పంచ్ బానోతు అరుణ,రమేష్ నాయక్, ఉపసర్పంచ్ గౌతమి సుధాకర్ నాయక్,పాలకవర్గ సభ్యులు,అలాగే హైదరాబాద్‌లోని శ్రీ వశిష్ట విద్యాసంస్థల చైర్మన్ ప్రమీల, జనరల్ మేనేజర్ వంశీ,సెంట్రల్ హెడ్ తేజ,ప్రిన్సిపాల్ శేషు,వైస్ ప్రిన్సిపాల్ స్నేహతో పాటు గ్రామస్తులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# రాజీనామా యోచనలో బిజెపి సీనియర్ నేత వీరారెడ్డి..!?

### 35 ఏళ్లుగా మునుగోడులో బిజెపి పటిష్టత కోసం సేవలు

### 5 పర్యాయాలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునికే పరిమితం

### పార్టీలో గుర్తింపు కరువు.. ప్రమోషన్ నిల్..!

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గ సీనియర్ బిజెపి నాయకుడు దోనూరు వీరారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. గత 5 పర్యాయాలుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మాత్రమే అవకాశం కల్పిస్తుండడం తప్ప పై పదవులకు అవకాశం లేకుండా పోయినట్లుగా తెలుస్తుంది. రాష్ట్ర కమిటీలో సరి అయిన గుర్తింపును కల్పించకపోవడం పట్ల అసంతృప్తిగా ఉన్నట్లుగా తెలుస్తుంది. రాష్ట్రస్థాయిలో తనకంటే జూనియర్లకు పై స్థాయిలో పదవులు ఇవ్వడం పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేసిన పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తిగా ఉన్నట్టుగా తెలుస్తుంది. అందుకే ఇటీవల పార్టీ నాయకులతో అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. గత నాలుగు దశాబ్దాలుగా ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ బీజేవైఎం బిజెపి పార్టీల పటిష్టత కోసం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కృషి చేస్తూ వస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలో బిజెపిని గ్రామస్థాయి నుంచి నిర్మాణం చేయడంలో దోనూరు వీరారెడ్డి కృషి చేస్తూ వస్తున్నారు. పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాలతో పాటు స్థానిక సమస్యల పైన ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేశారు. గ్రామస్థాయి నుంచి మండల జిల్లా రాష్ట్ర కమిటీల వరకు పనిచేస్తున్న ఆ పై స్థాయిలో తీసుకోకపోవడం వలనే పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లుగా తెలుస్తుంది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 30 మంది సర్పంచులు గెలిస్తే ఒక్క మునుగోడు నియోజకవర్గంలోనే ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12 మంది సర్పంచులను, ఉపసర్పంచ్లను మరో వంద మంది వరకు వార్డు సభ్యులను పిలిపించుకోగలిగారు. పార్టీలోకి



నిరంతరం యువకులను తీసుకుంటూ ప్రోత్సహిస్తూ వచ్చారు. సొంత మండలం సంస్థాన్ నారాయణపురం లో ఇద్దరు సర్పంచులు నలుగురు ఉపసర్పంచులు మరో 35 మంది వార్డు సభ్యులు బిజెపి నుంచి గెలుపొందారు. పార్టీ పటిష్టత కోసం ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న గుర్తింపు లేకపోవడం వల్లనే అసంతృప్తితో ఉన్న దోనూరు వీరారెడ్డి పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా గొంగిడి మనోహర్ రెడ్డి పని చేస్తున్న ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయాలలో పార్టీ కార్యక్రమాలలో అంతగా పాల్గొనడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు ఇప్పుడు దోనూరు వీరారెడ్డి సైతం పార్టీకి రాజీనామా చేస్తే మునుగోడు నియోజకవర్గంలో బిజెపి పరిస్థితి ఏమిటని పలువురు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తుంది.

# స్త్రీనిధి రుణాల్లో 'సిబ్బంది' దందా..

**సూర్యాపేట జిల్లాలో పక్కదారి పడుతున్న మహిళా సాధికారత!**

**లోన్ కావాలంటే కమిషన్ ఇవ్వాల్సిందే..**

**వీవోఏల చేతివాటం!**

**రికవరీ డబ్బులు బ్యాంకులకు చేరడం లేదు..**

**సొంతానికి వాడుకుంటున్న వైనం.**

**అమాయక మహిళల అవసరాలే ఆసరాగా అక్రమ వసూళ్లు.**

**సమగ్ర ఆడిట్ నిర్వహిస్తే బయటపడనున్న భారీ కుంభకోణం.**

**పాత సూర్యాపేటలో వీవోఏల 'డాన్' గిరి..**

**ఆత్మకూర్ (ఎస్) ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):**

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని స్వయం సమృద్ధి దిశగా నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీనిధి' పథకం సూర్యాపేట జిల్లాలో లక్ష్యం తప్పుతోంది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వీవోఏలు (విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్), పట్టణ ప్రాంతాల్లో ఆర్పీలు ( రిసోర్స్ పర్సన్ చక్రం తిప్పుతూ, పేద మహిళల అమాయకత్వాన్ని పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. రుణాల మంజూరు నుంచి మొదలుకొని, తిరిగి చెల్లింపుల వరకు ప్రతి అడుగులోనూ అక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### కమిషన్ ఇస్తేనే.. కదులుతున్న ఫైల్!

జిల్లాలోని 17,435 మహిళా సంఘాల్లోని సభ్యులకు అత్యవసర ఆర్థిక అవసరాల కోసం స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ. 30 వేల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందజేస్తారు. అయితే, ఈ రుణం పొందాలంటే క్షేత్రస్థాయిలో ఉన్న వీవోఏలు లేదా ఆర్పీలకు ముక్కుపిండి కమిషన్ చెల్లించాల్సి వస్తోంది. ఒక్కో లోన్ మంజూరుకు రూ. 500 నుంచి రూ. 2,000 వరకు వసూలు చేస్తున్నారని సమాచారం. "లోన్ కావాలంటే మాకు కొంత ఇవ్వాలి" అంటూ వీరు బాహాటంగానే దందాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కమిషన్ ఇవ్వని వారి ఫైళ్లను పక్కన పెట్టడం లేదా కొర్రీలు పెట్టడం వంటివి చేస్తూ మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

### రికవరీలో భారీ గోల్‌మాల్..

మరోవైపు, మహిళలు ప్రతి నెలా కట్టే వాయిదా డబ్బులను సేకరించి బ్యాంకుల్లో జమ చేయాల్సిన వీవోఏలు, వాటిని స్వంతానికి వాడుకుంటున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. బ్యాంకుల నుంచి నోటీసులు వచ్చినప్పుడో లేదా ఇతర గ్రూప్ సభ్యులు ఆరా తీసినప్పుడో గానీ అసలు విషయం బయటపడటం లేదు. కొన్ని మండలాల్లో అయితే సంఘం అధ్యక్షులతో కుమ్మక్కై, సభ్యులకు తెలియకుండానే వారి పేరు మీద రుణాలు డ్రా చేసి కాజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.జిల్లాలో దాదాపు 790 మహిళా సమాఖ్యలపై సమగ్రంగా ఆడిట్ నిర్వహిస్తే భారీ స్థాయిలో అవకతవకలు బయటపడే అవకాశం ఉంది. అయితే, ఆడిట్ ఖర్చులు సంఘాలే భరించాలని అధికారులు చెప్పడం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ఈ అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. కొందరు ఉన్నతాధికారుల అండదండలు కూడా వీరికి ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీనిధి' పథకం సూర్యాపేట జిల్లాలో కొందరు సిబ్బంది స్వార్థానికి బలైపోతోంది. క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించాల్సిన వీవోఏలు తమకు నచ్చిన వారికే రుణాలు ఇప్పిస్తూ, అందులో భారీగా కమిషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### రాజకీయ అండతో అరాచకం..

ఆత్మకూరు (ఎస్) మండలంలో ఒక వీవోఏ వ్యవహారం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజకీయ నాయకుల మద్దతు ఉండటంతో అధికారులకు కూడా భయపడకుండా, సంఘాలపై తన పెత్తనాన్ని చలాయిస్తున్నట్లు సమాచారం. ఎవరైనా మహిళా సభ్యులు ఆమెను వ్యతిరేకిస్తే లేదా ప్రశ్నిస్తే, వారికి లోన్లు రాకుండా అడ్డుకోవడం, ఫైళ్లను తొక్కిపెట్టడం వంటి పనులకు పాల్పడుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే, పొదుపు సంఘాల సభ్యులు ఆమెకు లోబడి ఉంటేనే రుణాలు అందుతాయనే పరిస్థితి నెలకొంది.కేవలం తమకు నచ్చిన వారికి లోన్లు ఇప్పించడమే కాకుండా, ఆ రుణం మంజూరైన వెంటనే అందులో కొంత మొత్తాన్ని 'కమిషన్' రూపంలో ఖచ్చితంగా వసూలు చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా కమిషన్ ఇవ్వడానికి నిరాకరిస్తే, వారికి భవిష్యత్తులో లోన్లు రాకుండా చూస్తామని బెదిరిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమాయక మహిళల పొదుపు సొమ్మును కాపాడాల్సిన వారే, ఇలా దళారీల్లా మారి దండుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి.

### రాజకీయ అండ,ఎదురు చెబితే వేధింపులు!

పాత సూర్యాపేట ప్రాంతంలో కొందరు వీవోఏలకు స్థానిక రాజకీయ నాయకుల మద్దతు ఉండటంతో అధికారులను కూడా లెక్కచేయడం లేదని తెలుస్తోంది. సంఘాల్లో ఎవరైనా మహిళా సభ్యులు అక్రమాలను ప్రశ్నించినా లేదా నిలదీసినా, వారికి భవిష్యత్తులో లోన్లు రాకుండా అడ్డుకోవడం, ఉన్న లోన్ల విషయంలో కొర్రీలు పెట్టడం వంటి వేధింపులకు పాల్పడుతున్నారు. "మేము చెప్పిందే వేదం.. మేము అడిగింది ఇవ్వాల్సిందే" అన్నట్లుగా వారి ప్రవర్తన ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజకీయ రంగు పులుముకుని, పొదుపు సంఘాల సభ్యులను ఇబ్బంది పెడుతున్న ఇటువంటి వీవోఏలపై తక్షణమే విచారణ జరపాలని బాధితులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే, స్త్రీనిధి పథకానికి అసలైన అర్థం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి!

జిల్లాలోని స్త్రీనిధి రుణాల మంజూరుపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడుతున్న వీవోఏలపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ రంగు పులుముకుని పేద మహిళల పొదుపు సొమ్ముతో ఆడుకుంటున్న వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలను తెలుసుకోవాలని ఆత్మకూరు (ఎస్),పాత సూర్యాపేట మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

# గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా: ఎమ్మెల్యే హరీశ్ రావు..

**నారాయణపేట జిల్లా:**

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమట?్మల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బడ్జెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలి నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగింది' అని అన్నారు.

# చెన్నై ప్లేయర్ సంజుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

**స్పోర్ట్స్ డెస్క్:**

ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ(శుక్రవారం) మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్( ), పటిష్ఠమైన పంజాబ్ కింగ్స్( జట్లు తలపడనున్నాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన సీఎస్కే.. ఈసారి తన హోం గ్రౌండ్ చెపాక్‌లో బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలో భారత వరల్డ్ కప్ 2026 హీరో, చెన్నై ఆటగాడు సంజు శాంసన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు వర్షం కురిపించారు. సంజు శాంసన్ లాగా బీజేపీ నేతలు పని చేయాలని అన్నారు.ఇవాళ(శుక్రవారం) కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత వరల్డ్ కప్ హీరో సంజు శాంసన్ పేరును ప్రస్తావించారు. టీ20 వరల్డ్ కప్ 2026 నాకౌట్‌లో సంజు శాంసన్ చెలరేగి ఆడాడని గుర్తు చేశారు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అతడిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయని తెలిపారు.